RNI No: APTEL -2023/89112 www.andhrapragathi.com

ప్రతి అక్షరం ప్రజాహితం

నేటి ఆంధ్రప్రగతి

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి నూతనంగా ప్రారంభించబడి అత్యంత ప్రజాదరణ పొందుతున్న తెలుగు దినపత్రిక ఆంధ్రప్రగతిలో పనిచేసేందుకు ఉత్సాహవంతులైన పాత్రికేయులను ఆహ్వానిస్తున్నాము. జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు, మండల రిపోర్టర్లు కావలెను. (కొత్తవారికి అవకాశం కల్పించబడును)

సెల్: 8121133006
9494220260

సంపుటి - 02 సంచిక - 64 పేజీలు - 04 వెల - 04/- గురువారం12 డిసెంబర్ 2024



- ప్రజా చైతన్యమే ప్రజాస్వామ్యానికి శ్రీరామ రక్ష : సీఎం చంద్రబాబు
- కలెక్టర్లకు దిశానిర్దేశం
- విధులపై సలహాలు, సూచనలు
- అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని హితవు
- ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని ఆదేశాలు

**జిల్లా కలెక్టర్లతో ఏపీ ప్రభుత్వ సమావేశం**

హాజరైన సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్

# హార్డ్ వర్క్ కంటే స్మార్ట్ వర్క్ ముఖ్యం

అమరావతి:ఆంధ్ర ప్రగతి డిసెంబర్ 11:

ప్రతి సంక్షోభంలో అవకాశాలు ఉంటాయని, సంక్షోభంలో అవకాశాలు సృష్టించుకోవడమే నాయకత్వమని, ప్రజా చైతన్యమే ప్రజాస్వామ్యానికి శ్రీరామరక్ష అని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. బుధవారం కలెక్టర్లతో సీఎం చంద్రబాబు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రయత్నాలు చేసిన వెంటనే ఫలితాలు రావని, నిరంతరం ప్రయత్నిస్తుంటేనే ఫలితాలు వస్తాయని అన్నారు. విశాఖలో గూగుల్ ఏర్పాటుకు ఎంవోయూ కుదిరిందని, మంత్రి లోకేష్ కృషితో గూగుల్ ఏర్పాటుకు మార్గం సుగమం అయిందని చంద్రబాబు అన్నారు.

మిగతా 2లో

# ఐపీసీ సెక్షన్ 498ఏ చట్టంతో కక్ష సాధింపు

- వేధింపుల నుంచి రక్షణ కోసం చేసిన చట్టాన్ని కక్ష సాధింపు కోసం ఉపయోగిస్తున్నారు: సుప్రీంకోర్టు
- భర్త, భర్త కుటుంబంపై కక్ష సాధించేందుకు తప్పుడు కేసులు పెడుతున్నారని మండిపాటు
- ఓ కేసు విషయంలో తెలంగాణ హైకోర్టు తీరును తప్పుబట్టిన సుప్రీం



ఆంధ్ర ప్రగతి డిసెంబర్ 11:

అత్తవారింట్లో భర్త, భర్త కుటుంబ సభ్యుల వేధింపుల నుంచి మహిళలకు రక్షణ కల్పించడం కోసం ఉద్దేశించిన చట్టాన్ని దుర్వినియోగపరుస్తున్నారంటూ సుప్రీంకోర్టు తీవ్ర అసహనం వ్యక్తం చేసింది. భర్తపై, భర్త కుటుంబంపై వ్యక్తిగత కక్ష సాధించడం కోసం 498 ఏ సెక్షన్ కింద తప్పుడు కేసులు పెడుతున్నారని మండిపడింది. పోలీసులు, యంత్రాంగం ఈ విషయంలో జాగ్రత్తగా వ్యవహరించాలని, వ్యక్తిగత కక్ష సాధింపులకు అవకాశం ఇవ్వకూడదని పేర్కొంది. ఈమేరకు తెలంగాణకు సంబంధించిన ఓ కేసు విచారణలో భారత అత్యున్నత న్యాయస్థానం ఈ వ్యాఖ్యలు చేసింది. వివాహాన్ని రద్దు చేయాలంటూ తాను కోర్టుకెక్కితే భార్య తనపై వేధింపుల కేసు పెట్టిందని, తప్పుడు ఉద్దేశంతో కక్ష సాధింపు కోసం పెట్టిన ఈ కేసును కొట్టేయాలని తెలంగాణ వ్యక్తి సుప్రీంను ఆశ్రయించారు. తెలంగాణ హైకోర్టు తన పిటిషన్ ను కొట్టేయడంతో సుప్రీంలో పిటిషన్ దాఖలు చేశారు. దీనిని విచారించిన జస్టిస్ బీవీ నాగరత్న, జస్టిస్ ఎన్ కోటీశ్వర్ సింగ్ ల ధర్మాసనం.. తెలంగాణ హైకోర్టు తీరును తప్పుబట్టిందిమిగతాది 2లో...



# విశాఖలో గూగుల్

- గూగుల్ తో ఎంవోయు కుదుర్చుకున్న ప్రభుత్వం
- చంద్రబాబు, నారా లోకేష్ సమక్షంలో సంతకాలు
- గూగుల్ విశాఖకు రావడం గేమ్ ఛేంజర్ అన్న సిఎం
- పెద్ద ప్రాజెక్ట్ తెచ్చిన చంద్రబాబును అభినందించిన పవన్

2లో

# వైసీపీ నేత పేర్ని నానికి బిగ్ షాక్.. క్రిమినల్ చర్యలకు సిద్ధమవుతున్న సర్కార్

- పేర్ని నాని గోడౌన్‌లో రేషన్ బియ్యం గల్లంతు
- గల్లంతైన బియ్యం విలువ సుమారు రూ.90 లక్షలు
- జరిమానాతో పాటు క్రిమినల్ చర్యలకు పౌర సరఫరాల శాఖ ఎండీ ఆదేశాలు



అమరావతి:ఆంధ్ర ప్రగతి డిసెంబర్ 11:

వైసీపీ నేత, మాజీ మంత్రి పేర్ని నానిపై క్రిమినల్ చర్యలు తీసుకునేందుకు ప్రభుత్వం సిద్ధమవుతోంది. నాని నిర్వహిస్తున్న గోడౌన్‌లో రేషన్ బియ్యం గల్లంతు కావడంపై కేసు నమోదయింది. రాష్ట్ర పౌరసరఫరాల శాఖ అద్దెకు తీసుకున్న గోడౌన్‌లో దాదాపు రూ.90 లక్షల విలువైన బియ్యం లెక్కలు తేలలేదు. దీనిపై సమగ్ర విచారణ చేయాలని సంస్థ ఎండీ మన్‌జీర్ జిలానీ ఆదేశించారు. బియ్యం గల్లంతు విషయంలో నానిపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. నాని రూ.1.80 కోట్లు జరిమానా చెల్లించడంతో పాటు క్రిమినల్ కేసులను ఎదుర్కోవాల్సి ఉంటుంది. మచిలీపట్నంలో నానికి చెందిన 40వేల మెట్రిక్ టన్నుల సామర్థ్యం కల్గిన గోడౌన్‌ను గత ప్రభుత్వ హయాంలో పౌర సరఫరాల శాఖ అద్దెకు తీసుకుని అందులో బియ్యాన్ని ఉంచారు.మిగతాది 2లో...

# అందరూ వాళ్ల మనుషులే... మరి బియ్యం ఎలా వస్తున్నాయి?: జగన్

ప్రకాశం జిల్లా నేతలతో జగన్ సమావేశం

కాకినాడ పోర్టు-బియ్యం అంశంపై వ్యాఖ్యలు

పయ్యావుల వియ్యంకుడు బియ్యం ఎగుమతిలో నెంబర్ అని వెల్లడి



2లో

# ఏపీలో టెన్త్, ఇంటర్ పరీక్షల షెడ్యూల్ విడుదల...

మార్చి 1 నుంచి ఇంటర్ పరీక్షలు

మార్చి 17 నుంచి టెన్త్ పరీక్షలు

ప్రకటన చేసిన విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్



అమరావతి:ఆంధ్ర ప్రగతి డిసెంబర్ 11:

ఏపీలో పదో తరగతి, ఇంటర్ పరీక్షల షెడ్యూల్ ను రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ విడుదల చేశారు. ఏపీలో 10వ తరగతి పరీక్షలు మార్చి 17 నుంచి జరగనున్నాయి. ఇంటర్ పరీక్షలు మార్చి 1న ప్రారంభం కానున్నాయి. టెన్త్ పరీక్షలు మార్చి 17 నుంచి మార్చి 31వ తేదీ వరకు నిర్వహించనున్నారు. ఇంటర్ ప్రథమ సంవత్సరం పరీక్షలు మార్చి 1 నుంచి 19 వరకు, ఇంటర్ ద్వితీయ సంవత్సరం పరీక్షలు మార్చి 3 నుంచి 20 వరకు జరగనున్నాయి.

మిగతాది 2లో...

# ట్రాఫిక్ నిబంధనల అమలులో నిర్లక్ష్యం

ఏపీలో హెల్మెట్ల నిబంధనలు అమలు కాకపోవడంపై హైకోర్టు అసంతృప్తి

ద్విచక్రవాహనదారులు రోడ్డెక్కితే హెల్మెట్ తప్పనిసరి

జరిమానాలు వేసినా చెల్లించడంలేదన్న పోలీసుల తరపు న్యాయవాది



2లో

# గత ప్రభుత్వంలో మీరు చేసిన తప్పులు సరిదిద్దండి

## జిల్లా కలెక్టర్లతో పవన్ కళ్యాణ్

- మీరు మౌనంగా ఉండటం వల్లే రూ10 లక్షల కోట్ల అప్పు
- కనీసం జీతాలు కూడా కూడా ఇవ్వలేని దుస్థితి
- ఎపిని అభివృద్ధి పథంలో నడిపేందుకు సహకరించండి
- చంద్రబాబు నేతృత్వంలో రాష్ట్రాన్ని నెంబర్ వన్ చేద్దాం



అమరావతి:ఆంధ్ర ప్రగతి డిసెంబర్ 11:

మీ పని మీరు చేస్తే చాలు.. మిగిలింది ప్రభుత్వం చూసుకుంటుందని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అన్నారు. ఏపీ సచివాలయంలో నేడు జరిగిన జిల్లాల కలెక్టర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, పలు కీలక కామెంట్స్ చేశారు. గత వైసీపీ ప్రభుత్వం లక్ష్యంగా విమర్శలు చేసిన పవన్, అలాగే ఐఏఎస్, ఐపీఎస్ ల పనితీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు.మిగతా 2లో...

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక



# హార్డ్ వర్క్ కంటే స్మార్ట్ వర్క్ ముఖ్యం

(మొదటి పేజీ తరువాయి)

గూగుల్ ఎంవోయూతో విశాఖలో అధిక అభివృద్ధి జరుగుతుందని సీఎం చంద్రబాబు ఆశాభావం వ్యక్తం చేశారు.హార్డ్ వర్క్ ముఖ్యం కాదని.. స్మార్ట్ వర్క్ కావాలని.. ఓటే దేశాన్ని కాపాడుతుందని, ప్రజాస్వామ్యం లేకపోతే నియంతృత్వం వస్తుందని సీఎం చంద్రబాబు అన్నారు. విధ్వంసక పాలన తర్వాత ఏపీలో పునర్నిర్మాణం జరుగుతోందని, ప్రభుత్వ విజన్ , డైరెక్షన్ కలెక్టర్‌లకు తెలియజేయడం ఈసమావేశం ముఖ్య ఉద్దేశమని అన్నారు. నాశనం జరిగాక దాన్నితిరిగి నిర్మించినప్పుడు, హార్డ్ వర్కు అవసరం అవుతుందన్నారు. క్రైసిస్‌లోనే అవకాశాలు ఉంటాయని.. దాన్ని తాను నమ్ముతానని.. ఎన్నికల కంటే ముందు తమకు ఓ అనుభవం ఉందని సీఎం అన్నారు. అయిదేళ్ళ తరువాత ఇండియాలో తప్పు చేసిన వారిని ఇంటికి పంపుతుందని, ఓటే ఈ దేశాన్ని కాపాడుతోందని, ప్రజాస్వామ్యంలో కరెప్షన్ జరగనప్పుడు నియంతలు పుడతారన్నారు.

### వైజాగ్‌లో గూగుల్ ఏర్పాటు..

ఐటి మంత్రి లోకేష్ అమెరికా వెళ్లి గూగుల్ వారిని సంప్రదించడతో వారు వైజాగ్ రావడానికి ఒప్పుకున్నారని, ఇప్పుడు వారితో ఒప్పందం చేసుకున్నామని చంద్రబాబు తెలిపారు. గూగుల్ తో చేసుకున్న ఒప్పందం విశాఖలో ఎంతో అభివృద్ధికి కారణం అవుతుందన్నారు. విశాఖ మంచి సిటీ అని గుర్తించామని గూగుల్ వాళ్లు చెపుతున్నారన్నారు. విశాఖకు గూగుల్ వాళ్లు వస్తున్నారంటే అది ఓ గేమ్ చేంజర్ అవుతుందన్నారు. విశాఖలో డేటా సెంటర్, ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్, సీ కేబుల్ కనెక్టివిటీ వస్తే విశాఖ ఓ డీప్ టెక్ డెస్టినేషన్ అవుతుందన్నారు. ప్రజలు హార్డ్ వార్కు కాకుండా స్మార్ట్ వర్కు చేయాలని కోరుతున్నానని, ఆర్టీజీఎస్‌తో గూగుల్ ఓ ఒప్పందం చేశారని, ఆ ఒప్పందం ఎంతో మేలు చేస్తుందన్నారు. విశాఖ పట్నం ఏజెన్సీ ఏరియాలో గంజాయి ఎక్కడ ఉందనేది గ్రహించామని, గూగుల్ శాటిలైట్ ద్వారా





గుర్తించి డ్రోన్లు పంపి నాశనం చేయగలుగుతామని, గూగుల్‌తో ఒప్పందం రాష్ట్రంలోని యువతకు గుడ్ న్యూస్ అని చంద్రబాబు వ్యాఖ్యానించారు.

### ఒకటిన జీలాలు, పెన్షన్లు..

గతంలో ఒకటో తారీఖున జీతాలు రాలేదని... ఇప్పుడు ఒకటో తారీఖునే జీతాలు, పెన్షన్‌లు ఇస్తున్నామని సీఎం చంద్రబాబు తెలిపారు. గతంలో అనేక తప్పులు జరిగాయని, తనకు కోపం, కసి ఉందని.. అయితే తొందరపడకుండా ముందుకు వెళ్ళాలని అన్నారు. రాష్ట్రం బ్రాండ్ అయిదేళ్ళలో దెబ్బతిన్నదని.. నమ్మకం పోయిందని, ల్యాండ్ గ్రాబింగ్ యాక్ట్ తీసుకువచ్చామని.. ఎవరయితే ల్యాండ్‌ను గ్రాబ్ చేసారో వారే దాన్ని ప్రూ చేసుకోవాలని చంద్రబాబు అన్నారు.

### ఇంకా వైఎస్సార్‌సీపీ వాసనలు పనిచేస్తున్నాయి..

ఇంకా వైఎస్సార్‌సీపీ వాసనలు పనిచేస్తున్నాయని, కేంద్రం ఇచ్చిన డబ్బులు డైవర్ట్ చేసారని.. వాటికి యూసి ఇచ్చి డబ్బులు తెస్తున్నామని సీఎం చంద్రబాబు చెప్పారు. ఏపీ రాజధాని అమరావతిని సెట్ చేశామని, కేంద్రం రూ. 15 వేల కోట్లు ఇచ్చిందని, బయటనుండి రూ. 16 వేల కోట్లు తెస్తున్నామని తెలిపారు. అమరావతికి రూ.31 వేల కోట్లు మొబలైజ్ చేశామని, ఫైనల్‌గా తోలిదశకు రూ.50 వేల కట్లు కావాలన్నారు. పెన్షన్‌ను 3 నెలలు పాటు క్యారీ ఫార్వర్డ్ చేస్తున్నామని, దేశంలోనే ఎక్కువ పెన్షన్‌లు ఇచ్చే రాష్ట్రం ఏపీ మాత్రమేనని అన్నారు. రూ. 33 వేల కోట్ల పించన్లు ఇస్తున్నామని, దీపం 2 కింద 40 లక్షల మందికి సొమ్ములు చెల్లించామని సీఎం చంద్రబాబు తెలిపారు.

### బియ్యం అక్రమ రవాణాకు అడ్డుకట్ట....

అయిదేళ్లలో నాశనం అయిన రోడ్లు అన్ని పాత్ హెూల్ ఫ్రీగా చేస్తున్నామని, రాష్ట్రంలో రేషన్ బియ్యం మాఫియాకు అడ్డుకట్టపడాలని సీఎం చంద్రబాబు అన్నారు. రాష్ట్రంలో ఏ నేరం జరిగినా దాని వెనుక గంజాయి, డ్రగ్స్ బ్యాచ్‌లు ఉన్నట్టు వెలుగులోకి వస్తోందన్నారు. గంజాయి, డ్రగ్స్ మాఫియా కట్టడికి అంతా కలిసి పనిచేయాల్సిందేనని, జిల్లాల్లో ఈ మాఫియాను కూకటి వేళ్లను పెకిలించేయాలని కలెక్టర్లను ఆదేశిస్తున్నానని అన్నారు. గతంలో భూముల్ని మాత్రమే కబ్జా చేసేవాళ్లు, ఇప్పుడు పోర్టులు, సెజ్‌లను కూడా కబ్జా చేసేస్తున్నారని ముఖ్యమంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలాంటి అక్రమాలను అడ్డుకునేందుకే ల్యాండ్ గ్రాబింగ్ యాక్ట్ అందుకే తీసుకువచ్చామన్నారు. 2047 విజన్ సాధన కోసమే రాష్ట్రంలో 20కి పైగా పాలసీలను తీసుకువచ్చామని, రాష్ట్రస్థాయితో పాటు జిల్లా, నియోజకవర్గ స్థాయిలోనూ ఈ విజన్ ప్లాన్ అమలు కావాలిన్నారు. 20 లక్షల మందికి ఉద్యోగాలు ఇవ్వటమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని తెలిపారు. అమరావతిని 31 వేల కోట్ల రూపాయల మేర నిధులతో నిర్మాణం చేపట్టబోతున్నామని, 2027కు పోలవరం పూర్తి చేసేందుకు గడువు నిర్దేశించుకుని ప్రణాళిక అమలు చేస్తున్నామన్నారు. వచ్చే విద్యా సంవత్సరం లోపు 16 వేల పైచిలుకు టీచర్ పోస్టుల భర్తీ చేస్తున్నామని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు.

# వైసీపీ నేత పేర్ని నానికి బిగ్ షాక్..
# క్రిమినల్ చర్యలకు సిద్ధమవుతున్న సర్కార్

(మొదటి పేజీ తరువాయి)అయితే తన గోడౌన్‌లో ఆకస్మికంగా బియ్యం తరలించడం వల్ల తరుగు వచ్చిందని, దాదాపు 3,200 బస్తాల తరుగు ఉన్నాయని, ఆ మేరకు తాము సొమ్ములు చెల్లించేందుకు సిద్ధమంటూ గత నెల పేర్ని నాని జిల్లా జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మకు లేఖ రాశారు. దీంతో అధికారులు నవంబర్, 28,29 తేదీల్లో తనిఖీలు నిర్వహించగా, 3,700 బస్తాల (185 టన్నుల) బియ్యం తగ్గాయని గుర్తించారు.

దీనిపై ఏమి చర్యలు తీసుకోవాలో తెలియజేయాలంటూ పౌర సరఫరాల సంస్థ ఎండీకి అధికారులు లేఖ రాశారు. ప్రభుత్వ లెక్కల ప్రకారం టన్ను బియ్యం రూ.48,500 చొప్పున గల్లంతైన బియ్యం విలువ రూ.89.72 లక్షలు, దీనికి రెట్టింపు జరిమానా వసూలు చేయాలని, క్రిమినల్ కేసులు నమోదు చేయాలని ఎండీ ఆదేశాలు జారీ చేశారు. అంతే కాకుండా గోడౌన్‌ను బ్లాక్ లిస్టులో పెడతామని అధికారులు వెల్లడించారు.

# ఐపీసీ సెక్షన్ 498ఏ చట్టంతో కక్ష సాధింపు

(మొదటి పేజీ తరువాయి)

వ్యక్తిగత కక్ష సాధింపు కోసమే పెట్టిందని స్పష్టంగా తెలుస్తున్నప్పటికీ కేసు కొట్టేయడానికి నిరాకరించడం తప్పిదమని వ్యాఖ్యానించింది.ఐపీసీ సెక్షన్ 498 ఏ లేదా భారతీయ న్యాయ సంహిత (బీఎన్ఎస్) లోని సెక్షన్ 86ను భర్త తరపువాళ్లపై కక్ష సాధించేందుకు భార్య ఓ ఆయుధంగా మార్చుకుంటోందని విమర్శించింది. దేశవ్యాప్తంగా ఇలాంటి కేసులు పెరుగుతుండడంపై సుప్రీం బెంచ్ ఆందోళన వ్యక్తం చేసింది. నిరాధార ఆరోపణలతో అమాయకులను కేసుల్లో ఇరికిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేసింది. స్పష్టమైన ఆధారాలు లేకుండా చేసే ఇలాంటి ఫిర్యాదుల ఆధారంగా భర్తను, భర్త కుటుంబ సభ్యులను ప్రాసిక్యూట్ చేయడం తగదని, ఈ తరహా ఫిర్యాదుల విషయంలో జాగ్రత్తగా వ్యవహరించాలని పోలీసు యంత్రాంగానికి సుప్రీంకోర్టు సూచించింది.

### ఏమిటీ ఐపీసీ సెక్షన్ 498 ఏ..

భర్త, భర్త కుటుంబ సభ్యులు వేధింపులకు పాల్పడిన సందర్భాలలో భార్యకు రక్షణ కల్పించేందుకు ఉద్దేశించినదే ఐపీసీ సెక్షన్ 498 ఏ లేదా భారతీయ న్యాయ సంహిత (బీఎన్ఎస్) లోని సెక్షన్ 86.. ఈ సెక్షన్ ప్రకారం.. వరకట్నం కోసం, అదనపు కట్నం కోసం లేదా మరేదైనా కారణంతోనో భార్యలపై భర్త, భర్త కుటుంబ సభ్యులు శారీరక, మానసిక వేధింపులకు పాల్పడితే ఐపీసీ 498 ఏ, బీఎన్ఎస్ 86 ప్రకారం కేసు నమోదు చేయవచ్చు. ఈ కేసుల్లో దోషిగా తేలితే భర్త, భర్త కుటుంబ సభ్యులకు మూడేళ్ల జైలు శిక్ష విధించే అవకాశం ఉంది. ఈ సెక్షన్ కింద నమోదు చేసిన కేసుల్లో బెయిల్ పొందే వీలులేదు. ఇది నాన్ బెయిలబుల్ కేసు.

# విశాఖలో గూగుల్

అమరావతి:ఆంధ్ర ప్రగతి డిసెంబర్ 11:

ప్రతి సంక్షోభంలో అవకాశాలు ఉంటాయని, సంక్షోభంలో అవకాశాలు సృష్టించుకోవడమే నాయకత్వమని, ప్రజా చైతన్యమే ప్రజాస్వామ్యానికి శ్రీరామరక్ష అని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. విశాఖలో గూగుల్ సంస్థ తన కార్యాలయం ఏర్పాటు చేసేందుకు ముఖ్యమంత్రి నివాసంలో జరిగిన ఒక కార్యక్రమంలో చంద్రబాబు, నారా లోకేష్ ల సమక్షంలో ఆ కంపెనీ ప్రతినిధులు నేడు ప్రభుత్వంతో ఒప్పందం కుదుర్చుకున్నారు.. ఒప్పంద పత్రాలపై సంతకాలు చేశారు.. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ%ొ% ప్రయత్నాలు చేసిన వెంటనే ఫలితాలు రావని, నిరంతరం ప్రయత్నిస్తుంటేనే ఫలితాలు వస్తాయన్నారు. విశాఖలో గూగుల్ ఏర్పాటుకు ఎంవోయూ కుదిరిందన్నారు.ఐటి మంత్రి లోకేష్ అమెరికా వెళ్లి గూగుల్ వారిని సంప్రదించడంతో వారు వైజాగ్ రావడానికి ఒప్పుకున్నారని, ఇప్పుడు వారితో ఒప్పందం చేసుకున్నామని చంద్రబాబు తెలిపారు. మంత్రి లోకేష్ కృషితో గూగుల్ ఏర్పాటుకు మార్గం సుగమమైందని చెప్పారు. గూగుల్ ఎంవోయూతో విశాఖలో అధిక అభివృద్ధి జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. విశాఖ మంచి సిటీ అని గుర్తించామని గూగుల్ వాళ్లు చెబుతున్నారన్నారు. విశాఖకు గూగుల్ వాళ్లు వస్తున్నారంటే అది ఓ గేమ్ చేంజర్ అవుతుందన్నారు.విశాఖలో డేటా సెంటర్, ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్, సీ కేబుల్ కనెక్టివిటీ వస్తే విశాఖ ఓ డీప్ టెక్ డెస్టినేషన్ అవుతుందన్నారు. ప్రజలు హార్డ్ వర్క్ కాకుండా స్మార్ట్ వర్క్ చేయాలని కోరుతున్నానని, ఆర్టీజీఎస్‌తో గూగుల్ ఓ ఒప్పందం చేశారని, ఆ ఒప్పందం ఎంతో మేలు చేస్తుందన్నారు. విశాఖపట్నం ఏజెన్సీ ఏరియాలో గంజాయి ఎక్కడ ఉందనేది గ్రహించామని, గూగుల్ శాటిలైట్ ద్వారా గుర్తించి డ్రోన్లు పంపి నాశనం చేయగలుగుతామని, గూగుల్‌తో ఒప్పందం రాష్ట్రంలోని యువతకు గుడ్ న్యూస్ అని చంద్రబాబు వ్యాఖ్యానించారు.

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ప్రత్యేక అభినందలు తెలియజేశారు. "రాష్ట్రానికి గూగుల్‌ను తీసుకువచ్చేందుకు మీరు చేసిన ప్రయత్నం అభినందనీయం. ప్రతిసారి మీరు మీ సామర్థ్యాన్ని ప్రూవ్ చేస్తూనే ఉన్నారు" అంటూ సీఎంను పవన్ పొగడ్తలతో ముంచెత్తారు. బుధవారం ఉదయం సీఎం చంద్రబాబుతో గూగుల్ ప్రతినిధులు భేటీ అయ్యారు.

# అందరూ వాళ్ల మనుషులే...
# మరి బియ్యం ఎలా వస్తున్నాయి?

### ప్రకాశం జిల్లా నేతలతో జగన్ సమావేశం

అమరావతి:ఆంధ్ర ప్రగతి డిసెంబర్ 11:

కాకినాడ పోర్ట్ నుంచి రేషన్ బియ్యం స్మగ్లింగ్ జరుగుతోందని, దీనికి మూలాలు వైసీపీ ప్రభుత్వ హయాంలోనే మొదలయ్యాయని కూటమి నేతలు ఆరోపిస్తుండడం తెలిసిందే. దీనిపై మాజీ సీఎం, వైసీపీ అధినేత జగన్ స్పందించారు. అధికారంలో ఉన్న ప్రభుత్వం వాళ్లదే, మంత్రులు వాళ్లే, అధికారులు వాళ్ల మనుషులే, వాళ్లే చెక్ పోస్టులు ఏర్పాటు చేసుకున్నారు, పోర్టులో కస్టమ్స్ సిబ్బంది వాళ్ల మనుషులే, భద్రతా సిబ్బంది కూడా వాళ్ల మనుషులే... అయినప్పటికీ బియ్యం తరలిపోతున్నాయంటే ఎవరు కారణం? ఆరు నెలలుగా కూటమి పాలన జరుగుతున్నా చెక్ పోస్టులు దాటుకుని మరీ బియ్యం వస్తున్నాయంటే దీని వెనుక ఎవరున్నారు? అని ప్రశ్నించారు. మంత్రి పయ్యావుల కేశవ్ వియ్యంకుడు బియ్యం ఎక్స్ పోర్ట్ లో నెంబర్ వన్ గా ఉన్నారు... ఇటీవల పోర్టులో డిప్యూటీ సీఎం తనిఖీలు చేశారంటున్నారు... కానీ పయ్యావుల వియ్యంకుడు ఎగుమతులు చేస్తున్న ఆ షిప్ ను మాత్రం తనిఖీ చేయలేదు అంటూ జగన్ ఆరోపించారు. ఉమ్మడి ప్రకాశం జిల్లా వైసీపీ ప్రజాప్రతినిధులతో జగన్ తాడేపల్లిలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలోనే ఆయన పైవ్యాఖ్యలు చేశారు.

# ఏపీలో టెన్త్, ఇంటర్ పరీక్షల షెడ్యూల్ విడుదల...

(మొదటి పేజీ తరువాయి)ఇంటర్ లో ఎథిక్స్ అండ్ హ్యూమన్ వాల్యూస్ పరీక్ష ఫిబ్రవరి 1వ తేదీన ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు నిర్వహిస్తారు. ఎన్విరాన్ మెంటల్ ఎడ్యుకేషన్ పరీక్షను ఫిబ్రవరి 3న ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు నిర్వహిస్తారు. ద్వితీయ సంవత్సరం ఎంపీసీ, బైపీసీ విద్యార్థులకు ప్రాక్టికల్ ఎగ్జామ్స్ ఫిబ్రవరి 10 నుంచి 20వ తేదీ వరకు నిర్వహించనున్నారు. ఇంటర్ ఒకేషనల్ కోర్సుల విద్యార్థులకు ప్రాక్టికల్స్ ఫిబ్రవరి 5 నుంచి 20వ తేదీ వరకు నిర్వహించనున్నారు.

### విద్యార్థులకు విషెస్ తెలిపిన నారా లోకేశ్

టెన్త్, ఇంటర్ పరీక్షల షెడ్యూల్ విడుదల చేసిన సందర్భంగా మంత్రి నారా లోకేశ్ సోషల్ మీడియాలో స్పందించారు. "డియర్ స్టూడెంట్స్... ఇంటర్ పరీక్షల షెడ్యూల్ రిలీజైంది. పరీక్షలపై దృష్టి పెట్టాల్సిన సమయం ఆసన్నమైంది. ప్రణాళికాబద్ధంగా పరీక్షలకు సన్నద్ధం కండి. ఒత్తిడిని దరిచేరనివ్వవద్దు. మీ ఆరోగ్యం జాగ్రత్తగా కాపాడుకోండి. పరీక్షలను మీ శక్తిమేర రాయండి. అందరూ చక్కగా చదివి పాసవ్వాలని కోరుకుంటున్నాను" అంటూ ఇంటర్ విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. ఇక పదో తరగతి విద్యార్థులను ఉద్దేశించి కూడా నారా లోకేశ్ సందేశం వెలువరించారు. "పదో తరగతి పరీక్షల షెడ్యూల్ వచ్చేసింది. మీరు సరిగ్గా ప్రిపేర్ కావడానికి, ఒత్తిడి లేకుండా పరీక్షలు రాయడానికి వీలుగా... వరుసగా కాకుండా, ప్రత్యామ్నాయ దినాల్లో పరీక్షలు నిర్వహిస్తున్నాం. ఈ మేరకు లభించిన అదనపు సమయాన్ని సద్వినియోగం చేసుకుని, బాగా చదివి అద్భుతమైన మార్కులు తెచ్చుకుంటారని ఆశిస్తున్నాం. ఈ సందర్భంగా నా పదో తరగతి తమ్ముళ్లకు, చెల్లెళ్లకు ఆల్ ది వెరీ బెస్ట్" అంటూ లోకేశ్ శుభాకాంక్షలు తెలిపారు.

# గత ప్రభుత్వంలో మీరు చేసిన తప్పులు సరిదిద్దండి

(మొదటి పేజీ తరువాయి)

ముందుగా ఆయన రాష్ట్రానికి గూగుల్ తీసుకురావడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ, అభినందనీయమని, సీఎం చంద్రబాబు నాయకత్వపు లక్షణాలకు ఇది నిదర్శనమని ప్రశంసించారు. అలాగే సీఎం చంద్రబాబు గొప్ప విజన్ తో పాలన సాగిస్తుంటే, అధికారులు కూడా అందుకు తగ్గట్లుగా పని చేయాల్సిన అవసరం ఉందన్నారు. గత ప్రభుత్వం చేసిన తప్పులు మూలాలను కదిలించే స్థాయికి వెళ్లిపోయాయని, వీటిని సరిదిద్దడానికి రాష్ట్రాన్ని గాడిలో పెట్టడానికి విభేదాలను పక్కన పెట్టాలని సూచించారు. తాము కూడా రాష్ట్రంలో ప్రజాస్వామ్యాన్ని కాపాడటం, ప్రజలకు ఇబ్బందులని తొలగించాలని కూటమి కట్టామని గుర్తు చేశారు.

తాను రివ్యూస్ చేస్తున్నప్పుడు గతంలో చాలా ఆర్థిక అక్రమాలు రూల్ బుక్ పాటించకుండా చేసినవి దృష్టికి వచ్చాయని అన్నారు పవన్ కల్యాణ్. ప్రజలను గత ప్రభుత్వం చాలా ఇబ్బందులు పెట్టిందని విమర్శించారు. రెవెన్యూ అధికారుల ద్వారా సినిమా టిక్కెట్లు అమ్మించడం, ఇసుక దోపిడి, ఇంకా అనేక అక్రమాలు కూడా అధికారుల ద్వారా సాగించిందని తెలిపారు.తాము అధికారంలో లేనప్పుడు సామన్యుడిలా బయట నుండి చూసినప్పుడు ఆశ్చర్యం అనిపించేదని, ఇంత మంది ఐఏఎస్ అధికారులు, సీనియర్ బ్యూరోక్రాట్స్ ఉన్నా కూడా ఎవరూ అభ్యంతరం చెప్పకపోవడం ఏమిటని పవన్ ప్రశ్నించారు.

గత ప్రభుత్వంలో అడ్మినిస్ట్రేషన్ పాత్ర లేదని, కేవలం వారు చెప్పింది వినడమే కానీ తప్పులు జరుగుతున్నాయని తెలిసినా వద్దని అధికారులు చెప్పక పోవడం ఏమిటన్నారు. రాజకీయ పాలన ఫెయిల్ అయితే అడ్మినిస్ట్రేషన్ దాన్ని సరిదిద్దే ప్రయత్నం చేయాలన్నారు. అయితే అలా చేయకపోవడం వల్ల రాష్ట్రానికి రూ.10 లక్షల కోట్లు అప్పులు వచ్చాయని తెలిపారు. ఈ గుణపాఠం ప్రతి ఒక్కరూ అర్థం చేసుకోవాలని లేకపోతే ప్రజలే తిరగబడతారన్నారు. సిరియా, శ్రీలంకలలో ఏం జరిగిందో చూశామన్నారు. సైబరాబాద్‌లో రాళ్లు, రప్పలు మధ్య ఓ నగరాన్ని సీఎం చూడగలిగారన్నారు.

కాగా, తమ పార్టీ కార్యాలయానికి వచ్చి జనం సమస్యలు చెప్తుంటే బాధ కలుగుతుందనన్నారు. మొన్నీమధ్య సత్యసాయి జిల్లాలోని వాటర్ సప్లై ఉద్యోగులకు నెలల తరబడి జీతాలు ఇవ్వలేదంటే అప్పటికప్పుడు సీఎం చంద్రబాబు చొరవ తీసుకుని 30 కోట్ల రూపాయలు వారి జీతాలకు విడుదల చేసారన్నారు. కాకినాడలో మంత్రి నాదెండ్ల మనోహర్ వెళ్లి, మూడు చెక్ పోస్టులు పెట్టినా కూడా అక్రమ బియ్యం రవాణా జరుగుతుందని ఎవరిని నిందించాలో అర్థం కావట్లేదని పవన్ అసహనం వ్యక్తం చేశారు. కాకినాడ పోర్టులో ఎలా కసబ్ ఎంటర్ అయ్యాడో అలాంటి పరిస్థితులు ఉన్నాయన్నారు. నాడు జరిగిన సంఘటన వల్ల 300 మంది ప్రాణాలు పోయారని ఉపముఖ్యమంత్రి పేర్కొన్నారు.

ఈ అక్రమాలను అరికట్టడం కలెక్టర్ల బాధ్యత కాదా ? ఎస్పీ బాధ్యత కాదా ? ఎలా వదిలేశారు ? చాలా నిరాశాజనకంగా ఉంది అంటూ నిష్టూరమాడారు పవన్. ఎందుకంటే మేము డబ్బులు సంపాదించుకోవడానికి కాదని,, నిస్వార్థంగా ప్రజలకోసం తాము పని చేస్తున్నా మీ సహకారం ఉండట్లేదని అసంతృప్తి వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వ ఆశయాలకు అనుగుణంగా పని చేయాలని పవన్ సూచించారు.

ఇన్నేళ్ల వైసీపీ పాలనలో రాష్ట్రం రూ.10లక్షల కోట్ల అప్పులు పాలైందని, అధికారులకు కనీసం జీతాలు కూడా ఇచ్చే పరిస్థితి లేకుండా పోయిందన్నారు. చంద్రబాబు నాయుడు డైనమిక్ లీడర్ షిప్‌లో ఏపీలో సుస్థిర పాలనను అందిచేందుకు అంతా సహకారం అందించాలని పవన్ కళ్యాణ్ పిలుపునిచ్చారు. . స్మగ్లింగ్‌పై విజిలెన్స్ అధికారులు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. ఆఖరికి పెట్రోల్‌లో కూడా కల్తీ పెరిగిపోతోందని అంటూ స్వయానా మంత్రి నాదెండ్ల మనోహర్ వెళ్లి సీజ్ చేయాల్సిన పరిస్థితి ఉందన్నారు. అధికారులు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉంటూ ఇలాంటి కల్తీలపై చర్యలు తీసుకోవాలని, లేదంటే సంబంధిత అధికారులపై చర్యలు తప్పవని హెచ్చరించారు. ఇసుకను స్ట్రీమ్ లైన్ చేసేందుకు చంద్రబాబు చర్యలు తీసుకుంటున్నారని చెప్పారు.

# ట్రాఫిక్ నిబంధనల అమలులో నిర్లక్ష్యం

### ఏపీలో హెల్మెట్ల నిబంధనలు అమలు కాకపోవడంపై హైకోర్టు అసంతృప్తి

అమరావతి:ఆంధ్ర ప్రగతి డిసెంబర్ 11:

ద్విచక్ర వాహనదారులు రోడ్డుపైకి వచ్చినప్పుడు హెల్మెట్ పెట్టుకోవడం తప్పనిసరి. అయితే ఏపీలో ఈ నిబంధన సరిగా అమలు కావడంలేదంటూ హైకోర్టు అసంతృప్తి వ్యక్తం చేసింది. హెల్మెట్ ధరించకపోవడం వల్ల రోడ్డు ప్రమాదాల్లో మృతుల సంఖ్య పెరుగుతోందని తాండవ యోగేశ్ అనే న్యాయవాది దాఖలు చేసిన పిటిషన్ పై హైకోర్టు విచారణ జరిపింది.

హెల్మెట్ లేకుండా వాహనాలు నడిపిన వారు రోడ్డు ప్రమాదాల్లో మరణిస్తే, ఆ బాధ్యత ఎవరిదని ఏపీ హైకోర్టు ప్రశ్నించింది. పోలీసులు ఈ విషయాన్ని ఎందుకు తీవ్రంగా పరిగణించడంలేదని న్యాయమూర్తి అడిగారు. అందుకు పోలీసుల తరఫు న్యాయవాది బదులిస్తూ... ట్రాఫిక్ డిపార్ట్ మెంట్ లో 8 వేల మంది సిబ్బంది అవసరమని, కానీ 1,800 మంది సిబ్బంది మాత్రమే ఉన్నారని వెల్లడించారు. హెల్మెట్ లేని వారికి జరిమానాలు విధిస్తున్నా, వారు ఆ జరిమానాలు చెల్లించడంలేదని తెలిపారు. అనంతరం, ఏపీ హైకోర్టు... ఈ వ్యవహారంలో సుమోటోగా ఇంప్లీడ్ పిటిషన్ దాఖలు చేయాలని రాష్ట్ర రవాణా శాఖ కమిషనర్ ను ఆదేశించింది. అంతేకాదు, వారంలోగా కౌంటర్ అఫిడవిట్ దాఖలు చేయాలని స్పష్టం చేశారు. అనంతరం, తదుపరి విచారణను వచ్చే వారానికి వాయిదా వేసింది. కాగా, ఈ ఏడాది జూన్ నుంచి సెప్టెంబరు మధ్య కాలంలో హెల్మెట్ ధరించని వ్యక్తులు 677 మంది రోడ్డు ప్రమాదాల్లో మరణించారని పిటిషనర్ పేర్కొన్నారు. అందుకు హైకోర్టు స్పందిస్తూ... హెల్మెట్ నిబంధనను కచ్చితంగా అమలు చేస్తే రోడ్డు ప్రమాదాల్లో మరణాల సంఖ్యను తగ్గించవచ్చని అభిప్రాయపడింది. ట్రాఫిక్ నిబంధనల అమలులో నిర్లక్ష్యం సహించరాదని పేర్కొంది. అంతేకాదు, ఏపీ హైకోర్టు మరో ఆసక్తికర వ్యాఖ్య కూడా చేసింది. కార్లలో ఏపీ నుంచి హైదరాబాద్ వెళ్లేవారు తెలంగాణ సరిహద్దులకు చేరుకున్న తర్వాతే సీట్ బెల్టులు పెట్టుకుంటున్నారని... దీన్నిబట్టే ఏపీలో రోడ్డు రవాణా నిబంధనలు ఎలా అమలు జరుగుతున్నాయో చెప్పవచ్చని వ్యాఖ్యానించింది.

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక
గురువారం12 డిసెంబర్ 2024

## నంద్యాల ఐఎంఏ ఆధ్వర్యంలో కౌమార బాలికలకు అవగాహన సదస్సు





ఆంధ్ర ప్రగతి నంద్యాల టౌన్ డిసెంబర్ 11: నంద్యాల ఐఎంఏ మిషన్ పింక్ హెల్త్ విభాగం ఆధ్వర్యంలో స్థానిక గురురాజా ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో కౌమార బాలికల కోసం ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. నంద్యాల ఐఎంఏ అధ్యక్షులు డాక్టర్ మధుసూదనరావు అధ్యక్షతన, మిషన్ పింక్ హెల్త్ విభాగం అధ్యక్షురాలు డాక్టర్ నెరవాటి అరుణకుమారి నిర్వహణలో జరిగిన ఈ కార్యక్రమంలో రుతుక్రమంలో పాటించవలసిన పరిశుభ్రత విధానాలు,రుతుక్రమంలో వచ్చే ఇబ్బందులు, గుడ్ టచ్, బాడ్ టచ్ (మంచి స్పర్శ, చెడు స్పర్శ )లను గుర్తించడం, రక్తహీనతకు లోను కాకుండా తీసుకోవలసిన చర్యల గురించి సదస్సులో పాల్గొన్న 400 మంది బాలికలకు అవగాహన కల్పించారు. ఈ అవగాహన సదస్సులో మిషన్ పింక్ హెల్త్ విభాగం అధ్యక్షురాలు డాక్టర్ అరుణ కుమారి, మిషన్ పింక్ హెల్త్ కార్యదర్శి డాక్టర్ సుసుమ, డాక్టర్ అనూష గింజుపల్లి, డాక్టర్ శ్రీవాణి సంపత్ పాల్గొని ప్రసంగించారు.

## సంక్షేమ హాస్టల్లో మెనూ బడ్జెట్ విడుదల చేయండి

**-ఆర్ ఎస్ యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆకుమల్ల శ్రీధర్**




ఆంధ్ర ప్రగతి నంద్యాల డిసెంబర్ 11:

నంద్యాల జిల్లాలో భువన విజయం కళాశాల నందు రెవల్యూషనరీ స్టూడెంట్ యూనియన్ 3.వ నంద్యాల జిల్లా మహాసభలో ఘనంగా జరిగాయి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆకుమల్ల శ్రీధర్ మాట్లాడుతూ టెక్నాలజీ మనకు ఎంత ఉపయోగించాలో దాని అధిగమించి మనిషికి సెల్ ఫోన్లకు బానిస అయిపోయారని తెలియజేశారు. సంక్షేమ హాస్టల్లో మెనూ బకాయిలు ఇప్పటికే చాలా నెలలు గడిచిన బడ్జెట్ విడుదల చేయలేదు వార్డెన్స్ తమ సమస్యలు తెలుపుతూ చికెన్, గుడ్లు, పాలు, అరటి పండ్లు వీటన్నిటికీ మా జీతాల డబ్బులు కూడా సరిపోవడం లేదని అప్పు ఇచ్చే వారు కూడా కరువు అయ్యారని తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఇకనైనా సంక్షేమ హాస్టల్లో బడ్జెట్ విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నాము. ఈ కార్యక్రమంలో భువన విజయం ప్రిన్సిపాల్ సుబ్బయ్య జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్. జిల్లా సహాయ కార్యదర్శి కౌశిక్. నాయకులు పాల్గొన్నారు.

## హెూటల్ అన్నపూర్ణ ఫ్యామిలీ రెస్టారెంట్ ను ప్రారంభించిన ఎన్ఎండి ఫిరోజ్.



ఆంధ్ర ప్రగతి నంద్యాల డిసెంబర్ 11:నంద్యాల పట్టణంలోని చామ కాలువ దగ్గర నూతనంగా ఏర్పాటు చేసిన అన్నపూర్ణ ఫ్యామిలీ రెస్టారెంట్ ను నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా ఎన్ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ అభివృద్ధి చెందుతున్న నంద్యాలలో ఇలా నూతనంగా హెూటల్లో రెస్టారెంట్ లు ప్రారంభించడం చలో శుభ సూచకమని వ్యాపార రంగంలో విప్లవాత్మకమైన మార్పుతో నంద్యాలలో నూతన హంగులతో హైదరాబాదును తలపించేలా అన్ని సౌకర్యాలతో అన్నపూర్ణ ఫ్యామిలీ రెస్టారెంట్ ను ప్రారంభించడం సంతోషమని తెలిపారు.

## ఆత్మహత్య చేసుకోవడానికి ప్రయత్నించిన అమ్మాయిని కాపాడిన శ్రీశైలం పోలీసులు





ఆంధ్ర ప్రగతి శ్రీశైలం : డిసెంబర్ 8వ తేదీ ఆదివారం సాయంత్రం సుమారు 04.00 గంటల సమయంలో గుంటూరు జిల్లా, తెనాలి మండలం, కొలకలూరు గ్రామానికి చెందిన బుర్రి వెన్నెల, వయస్సు 24 సం.లు, డాటర్ ఆఫ్ నరసింహారావు ఇంట్లో వాళ్ళ అమ్మ ఆరోగ్యం బాగా లేనందున లోన్ యాప్స్ ద్వారా రూ 15,000/- లోన్ తీసుకుని తీసుకున్న మొత్తానికి 5 రెట్లు ఎక్కువ మొత్తం డబ్బులు చెల్లించినప్పటికీ ఇంకా డబ్బులు కట్టాలని కట్టకపోతే లోన్ యాప్స్ వాళ్ళు ఆమె వ్యక్తిగత ఫొటోస్ వీడియోస్ ఆన్లైన్ లో అప్లోడ్ చేస్తామని బెదిరించడం వలన, ఆ వేధింపులు తట్టుకోలేక చనిపోవాలనే ఉద్దేశంతో శ్రీశైలం వచ్చి శ్రీశైలం నందు గల శిఖరం దగ్గర లోని 20 అడుగుల ఎత్తుగల అడవిలోని గోడ నుంచి కిందికి దూకింది. ఈ విషయం తెలుసుకున్న శ్రీశైలం వన్ టౌన్ పోలీస్ స్టేషన్ సీఐ ప్రసాద్ రావు వారి సిబ్బంది రవికుమార్, వెంకటనారాయణ, నాగవేణి, శివమహేంద్రరెడ్డి, రఘునాథుడు, రాజేంద్రకుమార్, ప్రసాద్, లాల్యా లతోపాటు వెళ్లి రాత్రి అంతా అడివి లో గాలింపులు చేపట్టి దొరకకపోయేసరికి, మళ్లీ తిరిగి వేకువ జామునుంది ఆమె కోసం అడివి లో గాలింపులు చేపట్టి అతి కష్టం మీద బుర్రి వెన్నెల ను కనిపెట్టి అడవి నుండి బయటకు తీసుకుని వచ్చి, ఆమె కుటుంబ సభ్యులకు సమాచారం అందించి దెబ్బలతో ఉన్న ఆమెను శ్రీశైలం దేవస్థానం హాస్పిటల్ నందు చికిత్స ఇప్పించి క్షేమంగా వారి తల్లిదండ్రులకు అప్పగించడం జరిగింది. లోన్ ఆప్స్ మరియు సైబర్ నేరాల దృష్ట్యా జాగ్రత్త వహించాలని, అప్రమత్తంగా ఉండాలని సూచించడం జరిగినది. యువతిని ప్రాణాలుతొ కాపాడినందుకు ఆమె కుటుంబ సభ్యులు శ్రీశైలం పోలీసులను నంద్యాల జిల్లా అభిజిత్ సింగ్ రానా అభినందించారు.

## ఒక శాతం లేబర్ సెస్ కార్మిక సంక్షేమ బోర్డుకు చెల్లించాలి.!






**-జాయింట్ కలెక్టర్ సి. విష్ణు చరణ్.**

ఆంధ్ర ప్రగతి నంద్యాల డిసెంబర్ 12: అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో జరుగుతున్న నిర్మాణ పనులకు చెందిన కాంట్రాక్టర్‌కు చెల్లించే సొమ్ములో ఒక శాతం లేబర్ సెస్ కార్మిక సంక్షేమ బోర్డుకు చెల్లించాలని జాయింట్ కలెక్టర్ సి. విష్ణు చరణ్ సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో లేబర్ సెస్ కార్మిక సంక్షేమ బోర్డుకు చెల్లించే అంశంపై సంబంధిత అధికారులతో జేసీ సమీక్ష నిర్వహించారు. కార్మికశాఖ జాయింట్ కమీషనరు బాలు నాయక్, ఉపకార్మిక కమీషనర్ వెంకటేశ్వర్లు, సహాయ కార్మిక కమీషనరు సి. బషీరున్నిసా బేగం, జిల్లా సమన్వయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ సి. విష్ణు చరణ్ మాట్లాడుతూ ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు అన్ని ప్రభుత్వ శాఖల్లో జరుగుతున్న నిర్మాణ పనులకు సంబంధించి కాంట్రాక్టర్‌కు చెల్లించే సొమ్ములో ఒక శాతం లేబర్ సెస్ కార్మిక సంక్షేమ బోర్డుకు చెల్లించేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అన్ని శాఖలతో సమన్వయపరచుకుని సంబంధిత సమాచారాన్ని ఎప్పటి కప్పుడు తెప్పించుకుని డేటా బేస్ ఏర్పాటు చేసుకోవాలని కార్మిక శాఖ అధికారులను ఆదేశించారు. ప్రతి నిర్మాణ సంస్థ చట్టాన్ననుసరించి విదిగా మీసేవ యందుగాని, ఆన్లైన్ ద్వారా రిజిస్ట్రేషన్ చేయవలసిందిగా సభ్యులను ఆదేశించారు. ప్రభుత్వ నిర్మాణ పనులు అమలు చేసే ప్రభుత్వ శాఖల అధికారులు, బిల్డింగ్ ప్లానులు అప్రూవల్ చేసే సంస్థలైన మున్సిపల్ కార్పొరేషన్, పంచాయతీరాజ్, ఏపీఐఐసీలకు చెందిన సంస్థలు ఒక శాతం లేబర్ సెస్ కార్మిక సంక్షేమ బోర్డుకు చెల్లించే అంశంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని జాయింట్ కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో ఆర్అండ్ బి ఎస్ఈ శ్రీధర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ నిరంజన్ రెడ్డి, ఇరిగేషన్ ఎస్ఈ సుబ్బరాయుడు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో వివిధ పోలీస్ స్టేషన్ ల పరిధిలో గ్రామసభలు నిర్వహణ..!

**-గ్రామాలలో ప్రజలందరూ ఐకమత్యంగా జీవించాలి.**

**-రోడ్డు ప్రమాదాలు,సైబర్ నేరాలు, మహిళలపై జరిగే నేరాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహణ.**

ఆంధ్ర ప్రగతి నంద్యాల జిల్లా డిసెంబర్ 11: నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఆదేశాలమేరకు నంద్యాల జిల్లాలోని వివిధ పోలీస్ స్టేషన్ ల పరిధిలో సంబంధిత పోలీసు అధికారులు వారి సిబ్బంది సహాయంతో గ్రామ సభలు నిర్వహించి ప్రస్తుతం సమాజంలో జరుగుతున్నటువంటి నేరాలపై అవగాహన కల్పించడం జరిగింది. ఈ సందర్భంగా పోలీసు అధికారులు మాట్లాడుతూ మీ గ్రామాలలో అల్లర్లు, గొడవలు జరగకుండా అందరూ ఐకమత్యంతో ప్రశాంతంగా జీవించాలని, ఏదైనా అనుకోని సంఘటన జరిగిన వెంటనే పోలీసులను ఆశ్రయించాలని వారు రక్షణ కల్పిస్తారని తెలియజేశారు. సైబర్ నేరాల పట్ల ప్రజలు, విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలి. డిజిటల్ అరెస్టులు అనేవి లేవు. సైబర్ నేరగాళ్ల చేతిలో పడి మోసపోవద్దు. మీ వ్యక్తిగత సమాచారం అనగా ఓ.టీ.పీ పాస్వర్డ్ మొదలగునవి ఎవరితోనూ పంచుకోరాదు. గుర్తుతెలియని వ్యక్తుల నుండి వచ్చే మొబైల్ లింకులు క్లిక్ చేయవద్దు. ఎవరైనా సైబర్



నేరగాళ్ల చేతిలో మోసపోతే వెంటనే 1930 నంబర్ కు కాల్ చేసి ఫిర్యాదు చేయండి.

మహిళలపై చిన్న పిల్లలపై జరిగే నేరాల పట్ల అప్రమత్తంగా ఉండండి. ఏదైనా అపాయం సంభవించినప్పుడు 100 మరియు 112 టోల్ ఫ్రీ నెంబర్ కి కాల్ చేసిన యెడల పోలీసు వారు రక్షణ కల్పించడం జరుగుతుంది. రోడ్డుపై



ప్రయాణించేటప్పుడు తప్పనిసరిగా రోడ్డు భద్రతా మరియు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి. వాహన డ్రైవర్లు తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్స్ తో పాటు మీరు డ్రైవింగ్ చేసే వాహనాలకు సంబంధించిన ధ్రువపత్రాలు తప్పనిసరిగా కలిగి ఉండాలి.

ఓవర్ లోడ్, ర్యాష్ డ్రైవింగ్, మద్యం సేవించి వాహనాలు నడపడం చెయ్యరాదు.

## వెలుగోడు ఎస్సై పై చర్యలు తీసుకోవాలి

**-గిరిజన సంఘాల నేతలు ధ్వజం.**

**-జాతీయ ఎస్టీ కమిషన్ కు గిరిజన సంఘాల నేతలు ఫిర్యాదు.**

ఆంధ్ర ప్రగతి నంద్యాల డిసెంబర్ 11: బుధవారం నంద్యాల జిల్లా కేంద్రంలోని గిరిజన సంఘ నేతలు ఏకమై యావత్ గిరిజన జాతిని కించపరిచిన ఎస్సై పై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా గిరిజన ప్రజా సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు రాజు నాయక్ రాష్ట్ర సహాయ కార్యదర్శి రవి నాయక్ నేషనల్ ట్రైబల్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు సుంకన్న జాతీయ గిరిజన భవిష్యత్తు కార్యాచరణ కమిటీ రాష్ట్ర అధ్యక్షులు శ్రీనివాసులు నాయక్ ఎరుకుల సంఘం నాయకులు మాట్లాడుతూ వెలుగోడు మండలం జమ్మి నగర్ తండా కు చెందిన మల్లి నాయక్ అనే వ్యక్తిని గత వారం రోజుల కిందట 6వ తేదీ వేరే కులస్తులు నలుగురు కలిసి రాళ్లతో కర్రలతో దాడి చేశారు. మల్లీ నాయక్ అనే వ్యక్తి కి తీవ్ర రక్త గాయాలు అయ్యాయి మెరుగైన చికిత్స కొరకు నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అయితే ఆరోజు 6వ తేదీన గిరిజనుడు పై దాడి చేస్తే ఎమ్మెల్సీ నమోదైన ఎందుకు కేసు కట్టడం లేదని బాధిత కుటుంబీకులు ఎస్సైను అడిగారు. న్యాయం జరగకపోవడంతో ఆ గ్రామ ప్రజలు స్టేషన్ ముందు బైఠాయించి ఆందోళన చేస్తే




అప్పుడు రాత్రి సమయంలో కేసు నమోదు చేశారు. ఆందోళన కంటే ముందు ఎస్సై విష్ణు నారాయణ మాట్లాడిన మాటలు ఏంరా సుగాలి లంజా కొడుకులారా వెంటనే న్యాయం చేయాలంటే ఎలా రా అంటూ ఫ్యామిలీ పేర్లతో అనరాన్ని బూతులు సంబోధించి మాట్లాడడం జరిగింది. ఫ్యామిలీ జోలికి వచ్చి మాట్లాడిన ఎస్సై తీరు పై అక్కడున్న గిరిజనులు కంటతడి పెట్టుకొని బయటికి వచ్చారు. గిరిజనుడికి న్యాయం కోసం వెలుగోడు పోలీస్ స్టేషన్ ఎదుట గిరిజన సంఘాల నాయకులతో కలిసి ఆ గ్రామ ప్రజలు యువకులు స్టేషన్ ఎదుట బైఠాయించారు. ఆ తర్వాత గిరిజనులు ధర్నాకు దిగడంతో ఎస్సై విష్ణు నారాయణ గారు ధర్నా చేస్తున్న గిరిజనులకు భయభ్రాంతులకు గురి చేయడమే కాకుండా మీరు వెళ్లకపోతే మీ అంతు చూస్తానని, మీ అందరిపై అక్రమ కేసు బనాయించి వివిధ కేసుల్లో ఇరికిస్తానని సుగాలి నా కొడుకుల్లారా లేయండి అంటూ దాడికి ప్రయత్నించాడు. మాకు న్యాయం చేయాలని నంద్యాల జిల్లా ఎస్పీకి ఫోన్లో ఫిర్యాదు చేశాము. ఎస్సై విష్ణు నారాయణ గారు మా దగ్గరికి వచ్చి ఎస్ పీ కే ఫోన్ చేసి చెప్తారా లంజా కొడుకులారా అంటూ మళ్లీ మా ఫ్యామిలీ వాళ్ల పేర్లతో చాలా దూరంగా తిట్టాడు. అన్ పార్లమెంట్ భాషతో దుర్భాషలాడి మమ్మల్ని కించపరిచేలా మాట్లాడిన ఎస్సై విష్ణు నారాయణ ని తగు చర్యలు తీసుకొని వారి పైన పి ఓ ఏ యాక్ట్ కింద అట్రాసిటీ కేసు నమోదు చేసి కఠినమైన చర్యలు తీసుకోవాలని వారు కోరారు

గిరిజనులు అంటే లెక్కచేయకుండా ఇష్టం సారంగా వ్యవహరించి బాధితుడికి న్యాయం చేయకపోగా అవతల వారితో కుమ్మక్కై న్యాయం కోసం వచ్చిన గిరిజనుల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించి దుర్భాషలాడడం సరైంది కాదని ఆవేదన వ్యక్తం చేశారు.

**-జాతీయ ఎస్టీ కమిషన్కు ఫిర్యాదు.**

జాతీయ ఎస్సీ ఎస్టీ కమిషన్ సభ్యులు నాయకులు జరిగిన విషయంపై ఫిర్యాదు చేసినట్లు వారు తెలిపారు. వారు స్పందిస్తూ గిరిజన జాతి పట్ల, సభ్యపరంగా ప్రవర్తించిన ఎస్సై పై నేషనల్ ఎస్టి కమిషన్ సీరియస్ గా తీసుకుంటుందని హామీ ఇచ్చారు.

## హిందూ శౌర్యాన్ని ప్రదర్శించాల్సిన సమయం ఆసన్నమైంది.! - బజరంగ్ దళ్

ఆంధ్ర ప్రగతి నంద్యాల డిసెంబర్ 11:

విశ్వ హిందూ పరిషత్ యువ విభాగం బజరంగ్ ఆధ్వర్యంలో గీతా జయంతిని పురస్కరించుకుని శౌర్య యాత్ర ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ శౌర్య యాత్రలో విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర ఉపాధ్యక్షులు యర్రం విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ హిందూ సంఘటిత శక్తిని జాగృత పరిచే దిశలో భాగంగా శౌర్య యాత్ర చేపట్టామని అన్నారు. జిల్లా అధ్యక్షులు బుగ్గన చంద్ర మౌళీశ్వర రెడ్డి మాట్లాడుతూ హిందూ దేవాలయాలకు స్వయం ప్రతిపత్తి కలిగించే సంకల్పం తో జనవరి 5న విజయవాడ లో జరగబోయే హైందవ



శంఖారావం భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ యాత్రలో బజరంగ్ దళ్ రాష్ట్ర కన్వీనర్ పోలేపల్లి సందీప్ , కమ్మయ్య,



వరప్రసాద్, శివ, కిరణ్, శ్రీకాంత్, నాగరాజ, రవి తేజ మరియు వివిధ ధార్మిక, కుల సంఘాల పెద్దలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక



# కర్నూలులో ఘనంగా సీ.ఎం.ఆర్ 40వ షాపింగ్ మాల్ ప్రారంభం.!











ఆంధ్ర ప్రగతి కర్నూలు డిసెంబర్ 11: ఆంధ్రప్రదేశ్, తెలంగాణ మరియు ఒడిశా రాష్ట్రాలలో అతిపెద్ద వస్త్ర వ్యాపార సంస్థ సి.ఎం.ఆర్. టెక్స్టైల్స్ & జ్యూయలర్స్ ప్రైవేట్ లిమిటెడ్, సి.ఎం.ఆర్. షాపింగ్ మాల్ను పార్క్ రోడ్, కర్నూలులో బుధవారం పాణ్యం శాసనసభ్యులు గౌరు చరితా రెడ్డి చే ఘనంగా ప్రారంభించడం జరిగింది. షాపింగ్ మాల్ ప్రారంబోత్సవం అనంతరం స్టోరులోని అన్నిరకాల వస్త్రాలను పరిశీలించారు. అందరూ మెచ్చే అన్నిరకాల డిజైన్లు చాలా తక్కువ రేట్లకే లభిస్తున్నాయని కొనియాడారు. అదేవిధంగా మన కర్నూలులో సి.ఎం.ఆర్. లాంటి పెద్ద మాల్స్ రావటం వలన మరిన్ని ఉద్యోగావకాశాలు లభిస్తాయన్నారు. ఈ సందర్భంగా సి.ఎం.ఆర్. చైర్మన్ వెంకటరమణ కి శుభాకాంక్షలు తెలిపారు. ముఖ్య అతిథులుగా డి. విష్ణువర్ధన్ రెడ్డి సీనియర్ టిడిపి లీడర్, కొడుమూరు నియోజకవర్గం, కుడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు మొదటి కొనుగోలు చేశారు. సి.ఎం.ఆర్. ఫౌండర్ & చైర్మన్ మావూరి వెంకటరమణ మాట్లాడుతూ.. తమ సంస్థను గత 4 దశాబ్దాలుగా ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ ప్రజలు ఆదరిస్తున్నారని తెలుపుతూ మాయొక్క 40వ షోరూమును కర్నూలులో ప్రారంభించటం చాలా సంతోషంగా ఉందన్నారు. సి.ఎం.ఆర్.లో షాపింగ్ అంటే ప్రపంచ స్థాయి అనుభూతి కలిగేలా ఉంటుందన్నారు. ప్రజలు తమకు కావాల్సిన అన్నిరకాల వేడుకలకు సి.ఎం.ఆర్. తగు విధంగా అన్ని మోడల్స్లో కుటుంబమంతటికీ నచ్చే విధంగా వస్త్రాలు అన్ని వర్గాల ప్రజలకు అతి తక్కువ ధరలకే అందించటం సి.ఎం. ఆర్. ప్రత్యేకత అన్నారు. తమ సొంత మగ్గాలపై నేయించిన వస్త్రాలను మార్కెట్లో మరెవ్వరూ ఇవ్వని ధరలకు సి. ఎం.ఆర్. అందిస్తుందన్నారు. సి.ఎం.ఆర్. మేనేజింగ్ డైరెక్టర్ మావూరి మోహన్ బాలాజీ మాట్లాడుతూ సి.ఎం.ఆర్. అంటే ది వన్ స్టాప్ షాప్ అన్నారు .ఫ్యామిలీ అందరికీ నచ్చే విధంగా అన్ని రకాల వెరైటీలు, డిజైన్స్ లభిస్తాయన్నారు. తమ వద్ద అందరికీ అందుబాటు ధరలలో లక్షలలో డిజైన్లు వేలల్లో వెరైటీలు లభిస్తాయన్నారు. ప్రస్తుత యువతరానికి నచ్చేవిధంగా అన్నిరకాల వెరైటీలు లభిస్తాయన్నారు.

ఈ కార్యక్రమంలో ప్రముఖ సినీతారలు ప్రముఖ సినీతారలు సంయుక్త మీనన్ మరియు మీనాక్షి చౌదరి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. జ్యోతిప్రజ్వలన చేసిన అనంతరం అన్ని సెక్షన్లు తిరిగి అన్ని రకాల వస్త్రాలను పరిశీలించి ఇక్కడ అన్ని రకాల వస్త్రాలు క్వాలిటీ చాలాబాగుందని, రీజనబుల్ ప్రైస్లో లభిస్తున్నాయన్నారు. అభిమానులతో సెల్ఫీలు దిగి తమ డ్యాన్సుతో ఫ్యాన్సును ఉర్రూతలూగించారు.

## ఏపీ ఆశ వర్కర్స్ యూనియన్ నూతన కమిటీ ఎన్నిక.




ఆంధ్ర ప్రగతి నంద్యాల డిసెంబర్ 11: ఏపీ ఆశా వర్కర్స్ యూనియన్ నంద్యాల జిల్లా జనరల్ బాడీ సమావేశం స్థానిక నంద్యాల జిల్లా సిపిఐ పార్టీ కార్యాలయం నందు జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏఐటియుసి నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి పి సుంకయ్య, ఆర్గనైజింగ్ సెక్రటరీ డి శివ బాలకృష్ణ, ఉపాధ్యక్షులు అబ్బాస్, హాజరు కావడం జరిగినది. జనరల్ బాడీ సమావేశానంతరం ఏపీ ఆశా వర్కర్స్ యూనియన్ నంద్యాల జిల్లా సమితి నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగినది. నూతన కమిటీ గౌరవ అధ్యక్షులుగా డి .శివ బాల కృష్ణ ,గౌరవ సలహాదారుగా అబ్బాస్ ,అధ్యక్ష కార్యదర్శులుగా కే సుధాలక్ష్మి ,వేదావతి, ఉపాధ్యక్షులుగా సి ఉమా ,జి ఆదిలక్ష్మి, టీ వరలక్ష్మి, సహాయ కార్యదర్శిగా హుస్సేన్ బి ,పి. అరుణ, హెచ్. పుష్పలత, కోశాధికారిగా కే. లక్ష్మీదేవి లతోపాటు 35 మంది కౌన్సిల్ సభ్యులతో నూతన కమిటీ అనుకోవడం జరిగినది.

## సామాజిక మాధ్యమాలో మహిళలను వేదిస్తే చట్ట ప్రకారం చర్యలు తప్పవు

### -ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి.



ఆంధ్ర ప్రగతి నంద్యాల జిల్లా డిసెంబర్ 11: సామాజిక మాధ్యమాల ద్వారా మహిళలు, పిల్లలపై వేధింపులకు పాల్పడేవారిపై ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారని లోక్ సభలో బుధవారం నంద్యాల ఎంపీ, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి సవివరంగా అడిగిన ప్రశ్నకు కేంద్ర సమాచార ప్రసారాల మంత్రిత్వ శాఖ జవాబు ఇచ్చింది. సామాజిక మాధ్యమాలలో మహిళలు, చిన్నారులను వేదిస్తున్నారని, వారి గౌరవ ప్రతిష్టలను కాపాడేందుకు కేంద్ర ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకుంటుందని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి అడిగింది. దీంతో కేంద్ర సమాచార ప్రసారాల మంత్రిత్వశాఖ ఎంపీ శబరి అడిగిన ప్రశ్నకు లోక్ సభలో జవాబు ఇచ్చింది. సామాజిక మాధ్యమాలలో మహిళలు, పిల్లలను వేదిస్తూ, అప్రతిష్టపాలు చేసేవారిపై చట్టప్రకారం చర్యలు తీసుకోవచ్చని కేంద్రం స్పష్టం చేసింది.సామాజిక మాధ్యమాలను దుర్వినియోగం చేస్తూ, ఇతరులను దూషించడం సహా సైబర్ నేరాలకు పాల్పడే వారిపై చట్టప్రకారం రాష్ట్రాలు చర్యలు తీసుకోవచ్చని కేంద్రం స్పష్టం చేసింది.భారత న్యాయ సవిత 2023 చట్టం ప్రకారం సోషల్ మీడియా సైకోలపై చర్యలు తీసుకునే అధికారం రాష్ట్రాలకు ఉందని కేంద్రం స్పష్టం చేసింది. మహిళలు, పిల్లలు, వ్యక్తిగత డేటా, వ్యక్తిగత స్వేచ్చను, హక్కులను కాపాడేందుకు డిజిటల్ పర్సనల్ డేటా ప్రొటక్షన్ యాక్ట్ 2023 అమలులో ఉందని ఎంపీ బైరెడ్డి శబరి అడిగిన ప్రశ్నకు కేంద్రప్రభుత్వం స్పష్టం చేసింది.

## అన్నదాతకు అండగా వైయస్ఆర్సిపి నిలిస్తుంది..!



ఆంధ్ర ప్రగతి నంద్యాల డిసెంబర్ 11: మున్సిపల్ చైర్ పర్సన్ మాబున్నీ సా, వైఎస్సార్సీపీ రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు డా. శశికళ రెడ్డి అన్నదాతకు అండగా వైయస్ఆర్ సిపి నిలిస్తుందని మున్సిపల్ చైర్ పర్సన్ మాబున్నీ సా, వైఎస్సార్సీపీ రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు డా. శశికళ రెడ్డి, వైఎస్సార్సీపీ నాయకులు పేర్కొన్నారు. వైయస్ఆర్ కాంగ్రెస్ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఇచ్చిన పిలుపు మేరకు నంద్యాల వైఎస్సార్ కార్యాలయంలో 'అన్నదాతకు అండగా వైయస్ఆర్ సిపి' పేరుతో రూపొందించిన పోస్టర్ ను ఆవిష్కరించారు.

ఈ సంధర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ మాబున్నీ సా, వైఎస్సార్సీపీ రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు డా. శశికళ రెడ్డి, వైఎస్సార్సీపీ నాయకులు మాట్లాడుతూ... అన్నదాతకు అండగా వైయస్ఆర్ సిపి నిలిస్తుందని, ప్రభుత్వం గిట్టుబాటు ధరకు రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేయాలని కోరుతూ ఈ నెల 13వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో చేపట్టిన కార్యక్రమంను విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు. నేడు రాష్ట్రంలో ధాన్యం కొనేవారు లేక రైతుల పరిస్థితి ధైన్యంగా మారిందని విమర్శించారు. రైతులు దళారీల గుప్పిట్లో విలవిల లాడుతున్నారని, రైతులను ఆదుకోవాలని ప్రభుత్వంపై వత్తిడి తెచ్చేందుకు వైయస్ఆర్ సిపి కార్యక్రమం చేపట్టిందన్నారు. ఈనెల 13న అన్ని జిల్లా కేంద్రాల్లో కలెక్టర్ లకు వినతిపత్రాలు అందజేయనునట్లు తెలిపారు. దిగుబడి తగ్గి నష్టపోయిన రైతుల గోడు పట్టించుకోలేదని ఆరోపించారు. దిగుబడి తగ్గి నష్టపోయిన రైతులు మరోవైపు గిట్టుబాటు రేటు దక్కక మరింత నష్టం పోతున్నారన్నారు. ప్రకృతి వైఫరీత్యాలతో తక్కువ రేటుకే ధాన్యం అమ్మకాలు చేయాల్సిన పరిస్థితుల్లో రైతులను ఆదుకోవాల్సిన ప్రభుత్వం గాలికి వదిలేసిందని విమర్శించారు.

రైతులను గాలికి వదిలేసిన ప్రభుత్వం

ఈ రాష్ట్రంలోని రైతులకు అండగా నిలిచేందుకు, ధాన్యం కొనుగోళ్ళలో ప్రభుత్వంపై వత్తిడి తెచ్చి, రైతులకు న్యాయం చేసేందుకు ఈ నెల 13న రాష్ట్ర వ్యాప్త కార్యక్రమాలకు శ్రీకారం చుట్టనున్నామని తెలిపారు. ఈ రోజు రాష్ట్రంలో రైతుల పరిస్థితి అతి దారుణంగా ఉందన్నారు. ఈ ఏడాది అకాల వర్షాలు, వాయుగుండాల వల్ల రైతుల పంట దిగుబడి ఇరవై నుంచి ముప్పై బస్తాలకే పరిమితం అయ్యింది. చివరికి ఆ ధాన్యంకు కూడా గిట్టుబాటు ధర కల్పించలేని దుర్మార్గమైన పరిస్థితిని ఈ రాష్ట్ర ప్రభుత్వం కల్పించిందని విమర్శించారు.

తక్కువ రేటుకే రైతులు ధాన్యం అమ్ముకుంటున్నారు 75 కేజీలకు రూ.1725 రూపాయల ధర ఎక్కడా ఇవ్వడం లేదు. తేమ శాతం ఉందని రూ.1300 కొనుగోలు చేస్తున్నారు. ధాన్యం నిల్వ చేసుకునే పరిస్థితి లేదు, రోడ్ల మీద పోసుకుంటున్నారు. మళ్ళీ వాయుగుండం అనే వార్తలతో రైతులు భయంతో ఎంతో కొంతకు ధాన్యం అమ్ముకుంటున్నారన్నారు.

వైఎస్సార్సీపీ హయాంలో రైతులు పంటలను మద్దతు ధర కన్నా ఎక్కువకే అమ్ముకున్నారు

వైయస్ఆర్ కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు మద్దతు ధర కన్నా ఎక్కువకే రైతులు ధాన్యం అమ్ముకున్నారు. ఈ కూటమి ప్రభుత్వం రైతు వ్యతిరేక ప్రభుత్వం మని, . కనీసం పదిశాతం కూడా ధాన్యం కొనుగోళ్ళ చేయడం లేదన్నారు. దీనికి నిరసనగా అన్ని జిల్లా కలెక్టర్ కార్యాలయ వద్దకు వెళ్ళి వినతిపత్రాలు సమర్పించబోతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వై ఎస్సార్సీపీ నాయకులు, వై ఎస్సార్సీపీ కౌన్సిలర్లు దేశం సుధాకర్రెడ్డి, సాధిక్ బాషా, కలాం, చంద్రశేఖర్రెడ్డి, మేస చంద్రశేఖర్, ఆరిఫ్ నాయక్, సాయిరాంరెడ్డి, దాల్మిల్ అమీర్, రామచంద్రుడు, జాకీర్ హుస్సేన్, లక్ష్మీనారాయణ, కిరణ్ కుమార్, బసవేశ్వరరెడ్మి, భాస్కర్ రెడ్డి, దండె సుధాకర్, సోమశేఖర్రెడ్డి, కాసిం, షేక్ రహంతుల్లా, దేవనగర్ బాష, ఎర్రన్న, కాల్వనాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

## ఆళ్లగడ్డ మండలంలో యమ్ ఎస్ ఏం ఈ సర్వే కార్యక్రమం




ఆంధ్ర ప్రగతి ఆళ్లగడ్డ డిసెంబర్ 11: ఆళ్లగడ్డ మండల పరిషత్ కార్యాలయం తరపున మండలంలోని అన్ని గ్రామాల్లో యమ్ యస్ యమ్ ఈ సర్వే ఆయా సచివాలయాల సిబ్బంది కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు ఆళ్లగడ్డ మండల పరిషత్ అభివృద్ధి అధికారి మహబూబ్ ఖాన్ తెలిపారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాలలో ఈ సర్వేను చేపట్టడం జరిగిందన్నారు. ఈ సర్వేలో భాగంగా ప్రతి గ్రామాలలో అన్ని రకాల వ్యాపారస్తుల, దుకాణాలను గుర్తించి వారి వివరాలన్నీ ప్రభుత్వం ఇచ్చిన యాఫ్ నమోదు చేయడం జరుగుతుందన్నారు. మండలంలో ఇప్పటివరకు 116 నిర్వహించడం జరిగిందన్నారు. జనవరి 15 తేదీ లోపు ఈ సర్వేను పూర్తి చేయడం జరుగుతుందని ఎంపీడీవో మహబూబ్ ఖాన్ తెలిపారు.

## అటవీ జంతువుల గణన సేకరణ పై సదస్సు.



ఆంధ్ర ప్రగతి మహానంది డిసెంబర్ 11: అటవీ జంతువుల గణన సేకరణ పై మహానందిలో పర్యావరణ కేంద్రం లో నీ అవగాహన సదస్సు నిర్వహించారు. అటవీ శాఖ డిప్యూటీ డైరెక్టర్ అనురాగ్ మిశ్రా ఆధ్వర్యంలో నిర్వహించారు. అటవీ జంతువులకు సంబంధించి వివరాలు ఎలా సేకరించాలి మాంసాహార శాఖాహార జంతువుల కు సంబంధించి పాదముద్రలతో పాటు అవి విసర్జించే పెంటికలు వివరాలు సేకరించే విధానంపై సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రేంజర్లు రుద్రవరం శ్రీపతి నాయుడు నంద్యాల దినేష్ కుమార్ రెడ్డి, బండి ఆత్మకూరు జెడ్ ఎన్ నాజిర్ జ, చలమా ఉదయ్ దీప్ ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## గీత అమృత వర్షిణి.. భగవద్గీత ఉపనిషత్తుల సారాంశం

**-సద్గురు భానుమతమ్మ ప్రముఖ ధార్మికవేత్త . -ఘనంగా ముగిసిన గీతా జయంతి వేడుకలు.**





ఆంధ్ర ప్రగతి కర్నూలు డిసెంబర్ 11: భగవద్గీత ఉపనిషత్తుల సారాంశమని, బ్రహ్మ విద్య అని, అటువంటి బ్రహ్మవిద్య అయిన భగవద్గీతపై శ్రాద్ధ కలగాలంటే ఎన్నో జన్మల సుకృతం ఉంటేనే సాధ్యమవుతుందని, ప్రముఖ ధార్మికవేత్త, విశ్రాంత అద్యాపకురాలు సద్గురు భానుమతమ్మ అన్నారు. విద్యాప్రకాశానందగిరి స్వామి గీతా ప్రచార ధామం, కర్నూలు వారి ఆధ్వర్యంలో భగవద్గీత సహస్ర గళార్చన పేరుతో నిర్వహించిన గీతా జయంతి వేడుకల సందర్భంగా వారు ముగింపు సభా కార్యక్రమంలో ముఖ్య వక్తగా పాల్గొని ప్రసంగించారు. భగవద్గీతపై భక్తులకు ఉన్న అనేక సందేహాలను నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో దాదాపు రెండు వేల మంది పాల్గొన్నారు. గీతా ప్రచార సంఘం అధ్యక్షులు గీతారత్న డి.వి.రమణ గీతా ప్రచారానికి చేస్తున్న కృషిని పలువురు ప్రశంసించారు. భగవద్గీతలో ప్రతిభ కనబరిచి, మైసూరు దత్తపీఠం నుండి బంగారు పథకం సాధించిన రాయచోటి నాగ జ్యోతిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా కర్నూలు నగర కమీషనర్ రవీంద్ర బాబు, చిన్మయ మిషన్ మాతా సుప్రేమానంద, గీతా ప్రచార సంఘం సభ్యులు ఇల్లూరు రమణ, సింహాద్రి రమేశ్, జగన్, అనంత అనిల్, మహాబలేశ్వర్, నాగోజీ, సత్యసాయి సేవాసమితి బృందంతో పాటు, వివిధ ధార్మిక సంస్థల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## వాల్మీకి కుటుంబానికి ఆపన్నహస్తం

### -ఎంవీఆర్పీఎస్ నేతల ఆధ్వర్యంలో చిరు సహాయం.



ఆంధ్ర ప్రగతి నంద్యాల డిసెంబర్ 11: ప్యాపిలీ గ్రామానికి చెందిన మెట్టుపల్లె చిన్న పులికొండ తండ్రి పెద్దపల్లి కొండన్న వయస్సు 26 సంవత్సరాలు డ్రైవర్గా జీవనంకొనసాగుతున్నవాడు నిన్న రాత్రి హార్ట్ ఎటాక్ తో చనిపోయినాడు అతనికి ఇద్దరు చిన్నపిల్లలు ఉన్నారు ఒకరి వయసు ఐదు సంవత్సరాలు ఒకరి వయసు 7 సంవత్సరాలు ప్యాపిలీ మండల వాల్మీకి నాయకులు వారి దగ్గరికి వెళ్లి పరామర్శించడం జరిగినది. మహర్షి వాల్మీకి రిజర్వేసన్ ప్రజా సమితి అధ్యక్షుడు శ్రీ పులికొండ అన్న ఆదేశాల మేరకు రాష్ట్ర సంయుక్త కార్యదర్శి బంగి.నాగరాజు డోన్ నియోజకవర్గ అధికార ప్రతినిధి మన్యపు బాల రంగయ్య ప్యాపిలి వార్డు మెంబర్ రంగనాయకులు ఎంవీఆర్పీఎస్ యూత్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పరింగి వెంకటేష్ ఎంవీఆర్పీఎస్ యూత్ నాయకులు జింకల ప్రతాప్ డోన్ నియోజకవర్గ అద్యక్షులు హనుమప్ప ఎంవీఆర్పీఎస్ మండలనేతలు పెద్దపూజర్ల కేశవులు కలచెట్ల నాగరాజు జక్కల చెరువు రామాంజనేయులు మొట్టె తిమ్మరాజు వారికి ఆర్థిక సహాయంగా 10,000 /- రూపాయలు అందజేయడమైనది.